www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 02.


nipuna
Every Wednesday Free Supplement

25 అక్టోబర్ 2023
పేజీలు 8

**ఇండియా-స్విట్జర్లాండ్**

భారత్-స్విట్జర్లాండ్ మధ్య స్నేహసంబంధాలకు 75 ఏళ్లు పూర్తయ్యాయి. దీనికి సంబంధించిన ప్రారంభ కార్యక్రమాన్ని ఉత్తరాఖండ్‌లోని కుమావో గ్రామంలో అక్టోబర్ 9 నుంచి మూడు రోజులు నిర్వహించారు. 'స్విస్ హిమాలయన్ బౌంటీ' పేరుతో చేపట్టారు. 1948లో ఇండియా-స్విట్జర్లాండ్ స్నేహసంబంధాలపై ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకున్నారు.

# 'స్టేజెస్ ఆఫ్ గ్రోత్' అనే సిద్ధాంతం ఎవరితో ముడిపడింది?




## ఆర్థికవృద్ధి - ఆర్థికాభివృద్ధి

**1. తలసరి ఉత్పత్తి పెరుగుతున్నప్పుడు, ఒకవైపు మూలధనం, పనివారల పెరుగుదల రేట్లకు వేరొక వైపు జనాభా పెరుగుదలకు మధ్య గల సంబంధాన్ని ఆర్థిక వృద్ధిగా వివరించిన అర్థ శాస్త్రవేత్త ఎవరు?**

1) రాగ్నార్ నర్క్‌సే 2) హర్ష్‌మన్
3) డబ్ల్యూడబ్ల్యూ రోస్టో
4) ఏడబ్ల్యూ లెవిస్

**2. అల్ప అభివృద్ధి దేశంలో మార్కెట్ అపరిపూర్ణతలు శ్రేష్ఠంగా ప్రతిబింబించేది?**

1) ధర మార్పులేమి
2) ఉత్పత్తి కారకాల గమనశీలత లేమి
3) ప్రత్యేకీకరణ కొరత 4) పైవన్నీ

**3. కింది వాటిని జతపర్చండి.**

ఎ. సాంఘిక ద్వంద్వత్వం 1. మింట్
బి. సాంకేతిక ద్వంద్వత్వం 2. జేహెచ్ బొకె
సి. విత్త ద్వంద్వత్వం 3. జార్గన్‌సన్

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-3, బి-1, సి-2
4) ఎ-2, బి-3, సి-1

**4. నవకల్పనలు చేపట్టడం ఎవరి పాత్ర అని షుంపీటర్ అన్నారు?**

1) పెట్టుబడిదారులు 2) రుణదాతలు
3) పనిచేసేవారు 4) వ్యవస్థాపకులు

**5. జోన్ రాబిన్‌సన్ ఉపయోగించిన 'స్వర్ణయుగం' తెలియజేసేది?**

1) ఆదిమ అర్థశాస్త్రం
2) బంగారు నాణేలు ఉపయోగించే ఆర్థిక వ్యవస్థ
3) సంపూర్ణ ఉద్యోగితతో కూడిన క్రమ వృద్ధి పరిస్థితి 4) పైవన్నీ

**6. కింది వాటిని జతపర్చండి.**

ఎ. వేతన వస్తు వ్యూహం 1. వకీల్, బ్రహ్మానందం
బి. విస్తరణ ప్రభావం 2. గున్నార్ మిర్దాల్
సి. క్రమ వృద్ధి సిద్ధాంతం 3. గౌతమ్ మాథుర్

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-2, బి-3, సి-1
4) ఎ-1, బి-3, సి-2

**7. పారిశ్రామిక రిజర్వ్‌సేన తెలియజేసేది?**

1) పరిశ్రమలకు సప్లయ్ చేసేందుకు రిజర్వ్ చేసిన ఆర్మీ
2) సంస్థలు తమ వద్ద రిజర్వ్ చేసిన ముడి సరకులు
3) పరిశ్రమల్లో ఉత్పత్తి చేసే వస్తువులను పరిశీలించేందుకు ప్రభుత్వం వద్ద గల ఒక విభాగం
4) స్థిర మూలధనం పెరుగుతూ రావడం వల్ల ఏర్పడే నిరుద్యోగ జనాభా

**8. కింది జతలను పరిశీలించండి?**

| సూచీ/సూచిక | అభివృద్ధి చేసిన వారు/ సంస్థ |
|---|---|
| ఎ. భౌతిక జీవన ప్రమాణ సూచీ- | మోరిస్ డేవిడ్ మోరిస్ |
| బి. లింగ అసమానత్వ సూచీ- | యూఎన్ మానవ హక్కుల మండలి |
| సి. మానవ అభివృద్ధి సూచీ- | ప్రపంచ ఆరోగ్య సంస్థ |
| డి. బహుపార్శ్వ పేదరిక సూచీ- | ఆక్స్‌ఫర్డ్ పేదరికం, మానవ అభివృద్ధి అంకురార్పణ/చొరవ, యూఎన్‌డీపీ |

**పై వాటిలో సరైన జవాబును ఎంపిక చేయండి?**

1) ఎ, బి, సి, డి 2) బి, సి 3) ఎ, డి 4) సి, డి

**9. కింది వాటిని జతపర్చండి.**

ఎ. సామాజిక ప్రగతి సూచిక 1. తలసరి స్థూలదేశీయోత్పత్తి
బి. స్థూల జాతీయ సంతోష సూచీ 2. శిశు మరణాల రేటు
సి. మానవ అభివృద్ధి సూచీ 3. మానవ ప్రాథమిక అవసరాలు
డి. భౌతిక మన్నిక జీవన సూచీ 4. ఆధ్యాత్మిక, సాంస్కృతిక అంశాలు

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-2, బి-1, సి-4, డి-4
3) ఎ-3, బి-4, సి-1, డి-2 4) ఎ-3, బి-4, సి-2, డి-1

**10. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. హెచ్‌డీఐ 2021/22 సూచీలో భారత్ స్థానం- 132
బి. తెలంగాణ హెచ్‌డీఐ ర్యాంక్ (2011-12 డేట్ ప్రకారం) చివరి స్థానంలో ఉన్న జిల్లా- మెదక్
సి. హెచ్‌డీఐ రూపకర్త- మహబూబ్ ఉల్ హక్

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**11. హాన్‌సన్ ఆర్థిక వృద్ధి సిద్ధాంతాన్ని ఏమని పిలుస్తారు?**

1) క్లిష్ట కనిష్ఠ సిద్ధాంతం
2) నవకల్పన సిద్ధాంతం
3) సంతులత వృద్ధి సిద్ధాంతం
4) దీర్ఘకాల స్తంభన సిద్ధాంతం

**12. మూలధన కల్పన డిమాండ్ వైపు నుంచి సంతులిత వృద్ధి ద్వారా పేదరిక వలయాన్ని ఛేదించవచ్చునని చెప్పినవారు?**

1) ఆర్ నర్క్‌సే 2) ఏవో హర్షమన్
3) డబ్ల్యూడబ్ల్యూ రోస్టో
4) హెచ్ లెబన్ స్టీన్

**13. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో తీవ్ర జనాభా పెరుగుదలకు కారణం?**

1) తక్కువ రేటు మరణాలు
2) ఎక్కువ రేటు జననాలు
3) కొన్ని చోట్ల ఎక్కువ రేటు, కొన్ని చోట్ల తక్కువ రేటు జననాలు
4) ఎక్కువ రేటు జననాలు, తక్కువ రేటు మరణాలు

**14. ఆర్థిక వృద్ధితో పాటు కలిగే మార్పు?**

1) వ్యవసాయం నుంచి పక్కకు
2) ఉత్పత్తి తయారీ నుంచి పక్కకు
3) వ్యవసాయానికి అనుకూలంగా
4) సేవల రంగం నుంచి పక్కకు

**15. పొదుపు చేయడం అనేది..**

1) ఏకైక వృద్ధి నిర్ణాయక అంశం
2) పెద్ద వృద్ధి నిర్ణాయక అంశం
3) వృద్ధి నిర్ణాయక అంశాల్లో ఒకటి
4) వృద్ధితో సంబంధం లేని అంశం

**16. వారెంటెడ్ వృద్ధిరేటు ఏ నమూనాకు సంబంధించింది?**

1) నవ్య సంప్రదాయ వృద్ధి నమూనా
2) హారడ్, డోమర్ వృద్ధి నమూనా
3) ఎండోజీనస్ వృద్ధి నమూనా
4) రికార్డో వృద్ధి నమూనా

**17. వెనుకబాటుతనానికి కింది వాటిలో ఏవి ప్రధాన కారణాలు?**

ఎ. చాలా తక్కువ తలసరి ఆదాయం
బి. మూలధన కొరత
సి. మానవ వనరులు, సహజ వనరుల అల్ప ఉపయోగిత
డి. సంప్రదాయ ఉత్పత్తి పద్ధతులు

1) ఎ, సి 2) ఎ, బి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

**18. 'స్టేజెస్ ఆఫ్ గ్రోత్' అనే సిద్ధాంతం ఎవరితో ముడిపడింది?**

1) సైమన్ కుజునెట్స్
2) కొలిన్ క్లార్క్
3) పాల్ శామ్యూల్‌సన్
4) డబ్ల్యూడబ్ల్యూ రోస్టో

**19. ఆర్థికాభివృద్ధి మాపనలకు సంబంధించి అవి అభివృద్ధి చెందిన వరుస క్రమం?**

ఎ. భౌతిక జీవన ప్రమాణ సూచీ
బి. లింగ అభివృద్ధి సూచీ
సి. మానవాభివృద్ధి సూచీ
డి. లింగ అసమానతల సూచీ

1) ఎ, సి, డి, బి 2) ఎ, డి, బి, సి
3) ఎ, సి, బి, డి 4) ఎ, బి, సి, డి

**20. అభివృద్ధిని దేనిలో మార్పుల ద్వారా గణిస్తారు?**

1) సంవత్సరంలో వృత్తుల్లో ఉన్న జనాభా తలసరి జీడీపీ ద్వారా
2) సంవత్సరంలో మొత్తం జనాభా తలసరి వాస్తవాదాయం ద్వారా
3) సంవత్సరంలో శ్రామిక శక్తి జనాభా తలసరి జీఎన్‌పీ ద్వారా
4) పని చేసే కుటుంబాల సగటు జీవన వ్యయం ద్వారా

**21. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి?**

ఎ. సంప్రదాయ సమాజం 1. మొదటి దశ
బి. ప్లవన దశకు ముందున్న దశ 2. రెండో దశ
సి. ప్లవన దశ 3. మూడో దశ
డి. పరిపక్వ దశ గమనం 4. నాలుగో దశ
ఇ. సామూహిక వినియోగ దశ 5. ఐదో దశ

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-2, బి-1, సి-3, డి-4, ఇ-5
3) ఎ-5, బి-1, సి-3, డి-4, ఇ-2
4) ఎ-3, బి-2, సి-1, డి-5, ఇ-4

**22. కింది వాటిని జతపర్చండి.**

ఎ. హెచ్‌డీఐ 1. 1997
బి. పీక్యూఎల్ఐ 2. 1979
సి. ఎంపీఐ 3. 2010
డి. హెచ్‌పీఐ-1 4. 1990
ఇ. హెచ్‌పీఐ-2 5. 1998

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-4, బి-2, సి-3, డి-5, ఇ-4
3) ఎ-4, బి-3, సి-2, డి-5, ఇ-1
4) ఎ-4, బి-2, సి-3, డి-1, ఇ-5

**23. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. ఇన్వర్టెడ్ యూ హైపోథీసిస్ అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది- సైమన్ కుజునెట్స్
బి. సైమన్ కుజునెట్స్ అభివృద్ధి క్రమంలో మూడు దశలున్నాయి

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**24. చరిత్ర అంటే నిరంతరం రెండు వర్గాల మధ్య పోరాటమే అన్నది ఎవరు?**

1) గున్నార్ మిర్దాల్ 2) సైమన్ కుజునెట్స్
3) కారల్ మార్క్స్ 4) డబ్ల్యూడబ్ల్యూ రోస్టో

**25. కింది వాటిని సరిగా జతపచండి?**

ఎ. ఆదిమ సమాజ 1. మొదటి దశ
బి. బానిస దశ 2. రెండో దశ
సి. భూస్వామ్య దశ 3. మూడో దశ
డి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ 4. నాలుగో దశ
ఇ. సామ్యవాద దశ 5. ఐదో దశ
ఎఫ్. కమ్యూనిజం 6. ఆరో దశ

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5, ఎఫ్-6
2) ఎ-2, బి-1, సి-3, డి-4, ఇ-5, ఎఫ్-6
3) ఎ-4, బి-1, సి-3, డి-2, ఇ-4, ఎఫ్-6
4) ఎ-3, బి-2, సి-1, డి-4, ఇ-5, ఎఫ్-6

**26. అసంతులిత వృద్ధి సిద్ధాంతానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**

ఎ. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది- షుంపీటర్
బి. ఈ సిద్ధాంతాన్ని మొదటిసారిగా అమలు చేసిన దేశం- భారత్
సి. ఈ సిద్ధాంతాన్ని భారతదేశంలో రెండో ప్రణాళికలో అమలు చేశారు

1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**27. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**

ఎ. మొదటి ప్రణాళిక హారడ్-డోమర్ నమూ నా ఆధారంగా రూపొందించారు
బి. రెండో ప్రణాళిక మహలనోబిస్ నమూనా ఆధారంగా రూపొందించారు
సి. ఏడో ప్రణాళిక వకీల్, బ్రహ్మానందం వేతన వస్తు వ్యూహం నమూనా ఆధారంగా రూపొందించారు

1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**28. కారల్ మార్క్స్ పేర్కొన్న ఇండస్ట్రియల్ రిజర్వ్‌డ్ ఆర్మీ ఏ అభివృద్ధి దశలో ఏర్పడుతుంది?**

1) భూస్వామ్య దశ
2) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
3) సామ్యవాద దశ
4) బానిస దశ

**29. ఆర్థిక వృద్ధికి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. ఇది పరిమాణాత్మకమైనది
బి. ఇది ఏకముఖమైనది
సి. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాల భావన

1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**30. ప్రపంచ బ్యాంక్ నివేదిక, ప్రపంచ అభివృద్ధి నివేదిక 2022 ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ ఏ వర్గీకరణలో ఉంది?**

1) తక్కువ ఆదాయం
2) దిగువ మధ్య ఆదాయం
3) ఎగువ ఆదాయం 4) అధిక ఆదాయం

**31. ఆర్థికాభివృద్ధికి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. ఇది గుణాత్మకమైనది
బి. ఇది బహుముఖమైనది
సి. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలకు వర్తిస్తుంది

1) ఎ, బి, సి 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, సి

**32. కింది వాటిలో ఆర్థిక వృద్ధి గల ఆర్థికేతర ఆటంకం ఏది?**

1) మార్కెట్ అసంపూర్ణతలు
2) పేదరికపు విషవలయాలు
3) మూలధనం కొరత
4) సాంఘిక సంస్థలు

**33. కింది వాటిని జతపర్చండి.**

రచయిత రచన
ఎ. ఆడమ్ స్మిత్ 1. పావర్టీ అండ్ ఫెమిన్స్
బి. అమర్త్యసేన్ 2. ది జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్, ఇంటరెస్ట్ అండ్ మనీ
సి. జేఎం కీన్స్ 3. ది వెల్త్ ఆఫ్ నేషన్స్

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-3, బి-1, సి-2
4) ఎ-2, బి-3, సి-1

**34. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి, విదేశీ పెట్టుబడులకు ఒక ప్రధాన మార్గమై దేశంలోకి మూలధనం, సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడమే గాక దీన్ని పెంచుతుంది?**

1) వడ్డీ చెల్లింపులు 2) పోటీతత్వం
3) ఆర్థిక వృద్ధి 4) రుణ భారం

**35. కింది వాటిలో అల్పాభివృద్ధి/ అభివృద్ధి చెందుతున్న దేశాల ఉమ్మడి లక్షణాల్లో ఒకటి?**

1) హెచ్చు ఆదాయ వృద్ధి
2) మందకొడి జనాభా వృద్ధి
3) తక్కువ స్థాయి మూలధన సంచయనం
4) పారిశ్రామిక వస్తువుల ఆధిక్యంగల ఎగుమతులు

**36. అభివృద్ధి స్థాయితో పాటు ఆదాయ అసమానతలు పెరుగుతాయి, తర్వాత తగ్గుతాయి అనే భావనను ప్రతిబింబించేది?**

1) కుజునెట్స్ వక్రరేఖ
2) రోస్టో వక్రరేఖ
3) లాఫర్ వక్రరేఖ
4) లారెంజ్ వక్రరేఖ

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-4, | 4-4, |
| 5-3, | 6-1, | 7-4, | 8-3, |
| 9-3, | 10-3, | 11-4, | 12-1, |
| 13-4, | 14-1, | 15-3, | 16-2, |
| 17-3, | 18-4, | 19-3, | 20-2, |
| 21-1, | 22-4, | 23-3, | 24-3, |
| 25-1, | 26-1, | 27-4, | 28-2, |
| 29-3, | 30-2, | 31-1, | 32-4, |
| 33-3, | 34-3, | 35-3, | 36-1 |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

